# పీహెచ్‌సీని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి

**✪ ఆశ కార్యకర్తలు-వైద్య సిబ్బందితో సమీక్ష సమావేశం**

**మందమరి, డిసెంబర్ 31, ప్రభాతవార్త**

మందమర్రి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్.అనిత ఆకస్మికంగా సందర్శించి, ఆశ ఆరోగ్య కార్యకర్తలు మరియు వైద్య సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్రంలో అమలవుతున్న వైద్య సేవలు, జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై విస్తృతంగా సమీక్ష చేశారు. గర్భవతుల నమోదు, వారి వివరాలను ఎంసీపీ కార్డుల్లో సక్రమంగా నమోదు చేయాలని సూచించారు. హైరిస్క్ గర్భిణులను గుర్తించి వారి వివరాలను రోజువారీగా సమీక్షించాలన్నారు. అలాగే ఉపకేంద్రాల వారీగా జరిగిన అబార్షన్ల వివరాలను సేకరించి, వాటి కారణాలను స్పష్టంగా నమోదు చేయాలని ఆదేశించారు. జాతీయ కీటకజనిత వ్యాధుల నియంత్రణకు చర్యలుమలేరియా, డెంగ్యూ, మిగతా 2లో..




# ఆదిలాబాద్ వార్త



మంచిర్యాల, కొమురం భీం ఆసిఫాబాద్, నిర్మల్

గురువారం 1, జనవరి 2026




# అట్రాసిటీ బాధితులకు సత్వర న్యాయం అందించేందుకు చర్యలు

**★ కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే**

**ఆసిఫాబాద్, డిసెంబర్ 31, ప్రభాతవార్త**

షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు అట్రాసిటీ బాధితులకు సత్వర న్యాయం, పరిహారం అందించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా ఎస్పి నితిక పంత్, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు లతో కలిసి అట్రాసిటీ కేసులపై అధికారులు, జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులతో నెలవారీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2025 సంవత్సరంలో అట్రాసిటీపై 32 కేసులు నమోదయాయని, 29 కేసులలో బాధితులకు 20 లక్షల రూపాయల పరిహారం మంజూరు అయిందని, ఈ నగదు బాధితుల బ్యాంకు ఖాతాలలో నమోదు చేయడం జరిగిందని తెలిపారు. అట్రాసిటీ కేసులలో బాధితులకు సత్వర న్యాయం, పరిహారం అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, ప్రతి నెల 30వ తేదీన గ్రామాలలో స్థానిక తహసీల్దార్, ఎస్ఐ ఇతర అధికారులతో పౌర హక్కుల దినోత్సవం నిర్వహించి చట్టాలపై ప్రజలకు అవగాహన సదస్సులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కుల వివక్ష లేకుండా అధికారులు అవగాహన సదస్సులు నిర్వహించాలని సూచించారు. ఎస్పి మాట్లాడుతూ అట్రాసిటీ కేసులపై పూర్తి స్థాయి విచారణ జరిపి నేరం చేసిన వారికి మిగతా 2లో..

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో నాణ్యమైన వైద్యం అందించాలి

**✦ నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**నిర్మల్ రూరల్, డిసెంబర్ 31, ప్రభాతవార్త**



నిర్మల్ జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో పేద ప్రజలకు కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా నాణ్యమైన, మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ వైద్య ఆరోగ్య శాఖపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గత ఏడాది కాలంలో జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి, ప్రసూతి ఆసుపత్రి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉప కేంద్రాలు తదితర అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా ప్రజలకు అందించిన వైద్య సేవల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇన్‌పేషెంట్, అవుట్‌పేషెంట్ సేవలు, ఇతర వైద్య సదుపాయాలు, ఆసుపత్రుల్లో కల్పించిన మౌలిక వసతులపై సమీక్షించారు. ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రుల్లో మరింత మెరుగైన వైద్యం అందేలా అన్ని స్థాయిల్లో ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం జిల్లా వైద్య కళాశాలపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. వైద్య కళాశాలలో మొదటి సంవత్సరం విద్యార్థులు 99 శాతం ఉత్తీర్ణత సాధించడం అభినందనీయమని పేర్కొంటూ విద్యార్థులు, అధ్యాపకులను అభినందించారు. రానున్న రోజుల్లో కూడా మెరుగైన బోధన అందిస్తూ ఇలాంటి మంచి ఫలితాలు సాధించాలని

మిగతా 2లో..

**ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య మీడియా**

# వారధిలా నిలవాలి

**✪ మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**✪ వార్త దినపత్రిక కాలసూచికలను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్**

**నస్పూర్, ప్రభాతవార్త**



ప్రజాస్వామ్యంలో ప్రభుత్వం అమలు చేసే అభివృద్ధి, సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చేయడంలో మీడియా కీలకమైన వారధిలా పనిచేస్తుందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ పేర్కొన్నారు. బుధవారం నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల మిగతా 2లో..

# వాస్తవాలను ప్రజలకు చేరవేయాలి

**☆ కలెక్టర్ వెంకటేష్ ధోత్రే**

**ఆసిఫాబాద్, ప్రభాతవార్త :**



ప్రస్తుతం జరుగుతున్న సంఘటనలను పాత్రికేయులు పరిశోధించి వాస్తవాలను ప్రజలకు చేరవేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ చాంబర్ లో వార్త పత్రికకు సంబంధించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎస్పీ నితికా పంత్, డిపిఆర్ఓ సంపత్‌తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం, ప్రజలకు వారధిగా పాత్రికేయులు పనిచేస్తూ ప్రజాస్వామ్యానికి మూలస్తంభంగా నిలబడల్లాన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ మిగతా 2లో..

# పీహెచ్‌సీని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి

**(మొదటిపేజీ తరువాయి)**

చికెన్ గునియా వంటి వ్యాధులు ప్రబలకుండా గ్రామపంచాయతీల సర్పంచులు, మున్సిపల్ శాఖ అధికారులతో సమన్వయంతో ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు.

### క్షయ వ్యాధి నివారణపై ప్రత్యేక కార్యాచరణ..

జాతీయ క్షయ వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా రోగులను తొందరగా గుర్తించి నిక్షయ్ పోర్టల్‌లో నమోదు చేయాలని తెలిపారు. మందుల వినియోగంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు, మారుమూల గ్రామాల్లో మొబైల్ ఎక్స్‌రే యూనిట్ ద్వారా పరీక్షలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. అసంక్రమణ వ్యాధుల స్క్రీనింగ్30 సంవత్సరాలు పైబడిన వారందరికీ పరీక్షలు నిర్వహించి వ్యాధిగ్రస్తులను గుర్తించడం, మందులు అందించడం, అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు.

### మానసిక ఆరోగ్యం - వాతావరణ మార్పులపై అవగాహన..

కళాశాలల్లో మానసిక ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చలికాలంలో ఉష్ణోగ్రతలు తగ్గడం వల్ల జలుబు, దగ్గు, జ్వరాలు వచ్చే అవకాశం ఉన్నందున వృద్ధులు, గర్భవతులు, బాలింతలు, చిన్నపిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఇంటి సర్వేలు, జనాభా స్థిరీకరణకు ఆదేశాలు ఆశ కార్యకర్తలు తమ పరిధిలో ఇంటింటి సర్వేలు నిర్వహించాలని, సబ్‌సెంటర్ వారీగా జనాభాను స్థిరీకరించి లక్ష్యాలను సాధించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పీహెచ్‌సీ పరిధిలో అవగాహన కార్యక్రమాలు కొనసాగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలోఉప జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుధాకర్ నాయక్, వైద్యులు డాక్టర్ రమేష్, డాక్టర్ మానస, డాక్టర్ దివ్య, సీహెచ్‌వోలు కాకిరాల వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, లక్ష్మణస్వామి, డీపిహెచ్ఎన్ ఆర్ఎస్ పద్మ, మార్తా, కళావతి, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్, ఆశ ఆరోగ్య కార్యకర్తలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు

# వాస్తవాలను ప్రజలకు చేరవేయాలి

**(మొదటిపేజీ తరువాయి)**

పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత పాత్రికేయుల మీద ఉందని తెలిపారు. పత్రికల్లో ప్రచురితం అయ్యే వార్తలు ప్రజలను చైతన్య పరిచేలా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో వార్త పత్రిక జిల్లా స్టాఫర్ గిరిజ, నియోజకవర్గం ఇంచార్జ్ లు శ్రీధర్, రాజు, మండల రిపోర్టర్లు రవిప్రసాద్, సంజీవ్, లక్ష్మణ్, రాజు, ప్రసాద్, రాజు తదితరులు పాల్గొన్నారు.




# జర్నలిస్టులకు సత్వరమే ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

## - కలెక్టర్ హామీ మేరకు తాత్కాలికంగా దీక్ష విరమణ

**నిర్మల్‌రూరల్, డిసెంబర్ 31, ప్రభాతవార్త:**

నిర్మల్ జిల్లా కేంద్రంలో పాత్రికేయులుగా విధులు నిర్వర్తిస్తున్న అర్హులైన పాత్రికేయులకు సత్వరమే ఇళ్ల స్థలాలను కేటాయించాలని నిర్మల్ ప్రెస్ క్లబ్ డిమాండ్ చేసింది. జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు ఇచ్చిన హామీతో పాటు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సానుకూలంగా స్పందించిన నేపథ్యంలో గత తొమ్మిది రోజులుగా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయం ఎదుట నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలను తాత్కాలికంగా విరమిస్తున్నట్లు బుధవారం ప్రకటించింది. పాత్రికేయులకు సాధ్యమైనంత త్వరగా ఇళ్ల స్థలాలు ఇప్పించేందుకు కృషి చేస్తామని బీజేఎల్పి నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి పేర్కొనడం, మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి, డిసిసి మాజీ అధ్యక్షుడు శ్రీహరిరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అర్జుమంద్ అలీ, మున్సిపల్ మాజీ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి సహకరించిన నేపథ్యంలో నిర్మల్ ప్రెస్ క్లబ్ తొమ్మిది రోజులపాటు నిరాటంకంగా నిర్వహించిన రిలే నిరాహార దీక్షలకు తాత్కాలికంగా విరమణ ఇచ్చింది. మరోవైపు సాధ్యమైనంత త్వరగా తమకు ఇళ్ల స్థలాలను ఇవ్వాలని మరో మారు ప్రెస్ క్లబ్ విన్నవించింది. లేని పక్షంలో తమ నిరసనలను ఈసారి మరింత ఉధృతం చేస్తామని స్పష్టం చేసింది. తొమ్మిది రోజుల పాటు కొనసాగిన రిలే నిరాహార దీక్షలకు సంఘీభావం తెలిపిన పార్టీలు, సంఘాలు, నాయకులు, బాధ్యులందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో నాణ్యమైన వైద్యం అందించాలి

**(మొదటిపేజీ తరువాయి)**

సూచించారు. వైద్య కళాశాల, నర్సింగ్ కళాశాలలో మౌలిక సదుపాయాల పనులు ఏవైనా పెండింగ్‌లో ఉంటే వెంటనే పూర్తి చేసి, విద్యార్థులకు అనుకూల వాతావరణంలో విద్యాభ్యాసం చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. అనంతరం గ్రామీణ ప్రజల కోసం వారి నివాస ప్రాంతాల్లోనే క్షయ వ్యాధిని గుర్తించే పోర్టబుల్ ఎక్స్‌రే యంత్రాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాల్లోని పేద ప్రజలకు క్షయ వ్యాధి నిర్ధారణలో ఈ యంత్రం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. దీని ద్వారా ప్రజలకు ప్రయాణ భారం తగ్గి, వేగంగా చికిత్స ప్రారంభించేందుకు అవకాశం కలుగుతుందని అన్నారు. యంత్రం పనితీరును అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి రాజేందర్, వైద్య కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు గోపాల్స సింగ్ సరోజ, సురేష్, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య మీడియా వారధిలా నిలవాలి

**(మొదటిపేజీ తరువాయి)**

కలెక్టర్ ఛాంబర్‌లో వార్త దినపత్రికకు సంబంధించిన నూతన సంవత్సర కాలసూచికలను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం పేదల కోసం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలను ప్రజలకు సమర్థవంతంగా వివరించాల్సిన బాధ్యత ప్రసార మాధ్యమాలపై ఉందన్నారు. అదే సమయంలో ప్రజలు క్షేత్రస్థాయిలో ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావడం ద్వారా అర్హులైన పేదలకు సంక్షేమ ఫలాలు అందుతాయని ఆయన అభిప్రాయపడ్డారు. సమాజంలో జరుగుతున్న ప్రతి అంశంపై మీడియా ఎప్పటికప్పుడు స్పందించాలని, వారతన సేకరణలో వాస్తవాలను మాత్రమే ప్రజలకు, ప్రభుత్వానికి తెలియజేయాలని సూచించారు. జర్నలిజం విలువలను కాపాడుతూ సామాజిక అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సంబంధాల అధికారి ఎం. కృష్ణమూర్తి, వార్త దినపత్రిక ప్రతినిధులు కోడూరి శ్రీనివాస్, మేకల భీమయ్య, క్యాతం రాజేష్, ప్రభుదాస్, అహ్మద్, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

# అట్రాసిటీ బాధితులకు సత్వర న్యాయం అందించేందుకు చర్యలు

**(మొదటిపేజీ తరువాయి)**

శిక్షపడేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. బాధితులకు న్యాయం చేస్తున్నామని, అట్రాసిటీ కేసుల విచారణను వేగవంతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాగజ్ నగర్ డీఎస్పీ వాహియొద్దీన్, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి అశోక్, సత్యజిత్ మండల్, జిల్లా సంక్షేమ అధికారి ఆడెపు భాస్కర్, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రమాదేవి, మానిటరింగ్ కమిటీ సభ్యులు కేశవరావు, అశోక్, సిడాం అర్జు, గోపాల్, గణేష్, గంగుబాయి తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల ప్రయోజనాలను విస్మరించిన గుర్తింపు సంఘం

## - ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్ బి. జనక్ ప్రసాద్

## - సింగరేణి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సానుకూలం

**నస్పూర్, డిసెంబర్ 31, ప్రభాతవార్త**

సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికలు జరిగి రెండేళ్లు గడుస్తున్నా, కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో గుర్తింపు సంఘం ఏఐటీయూసీ పూర్తిగా విఫలమైందని ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్ బి. జనక్ ప్రసాద్ విమర్శించారు. బుధవారం నస్పూర్ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి వేదిక అయిన స్ట్రక్చర్ మీటింగ్‌ను బహిష్కరించడం సిగ్గుచేటని, ఐఎన్‌టీయూసీ చొరవతోనే మళ్లీ సమావేశం జరిగిందని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే కార్మికుల సంక్షేమం కోసం పలు విప్లవాత్మక నిర్ణయాలు తీసుకుందని జనక్ ప్రసాద్ తెలిపారు. కారుణ్య నియామకాల వయోపరిమితిని 35 నుండి 40 ఏళ్లకు పెంపు, కాంట్రాక్టు కార్మికులకు బోనస్, కోటి రూపాయల ప్రమాద బీమా, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణానికి చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఇటీవల హైదరాబాద్‌లో మంత్రులను కలిసి కార్మికుల చిరకాల డిమాండ్లపై చర్చించినట్లు ఆయన పేర్కొన్నారు. ప్రధానంగా ఆదాయపన్ను మినహాయింపు, సొంత ఇంటి పథకం అమలు, కొత్త బొగ్గు గనుల ప్రారంభం, పెండింగ్‌లో ఉన్న 3,700 కోర్టు కేసుల పరిష్కారానికి లోక్ అదాలత్ నిర్వహణ వంటి పలు అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామని, వీటన్నింటిపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారని తెలిపారు. గత పదేళ్లుగా సంస్థను దోచుకున్న బీఆర్ఎస్ అనుబంధ సంఘం తీరును ఆయన తూర్పారబట్టారు. ఈ సమావేశంలో సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్లు కాంపల్లి సమ్మయ్య, జెట్టి శంకర్ రావు, నాయకులు కలవేన శ్యామ్, ఏనుగు రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# ఎమ్మెల్యే చేతుల మీదుగా చెక్కుల పంపిణీ

**మంచిర్యాల, డిసెంబర్ 31, ప్రభాతవార్త**



మంచిర్యాల జిల్లా కలెక్టర్ దీపక్ కుమార్, మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ చేతుల మీదుగా సీఎం సహాయనిధి చెక్కులు, కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. మంచిర్యాల కార్పొరేషన్ పరిధిలోని పద్మనాయక ఫంక్షన్ హాల్‌లో మంచిర్యాల నియోజకవర్గానికి చెందిన 40 మంది లబ్దిదారులకు సీఎం సహాయనిధి విలువైన 109,7500 రూపాయల చెక్కులను, మంచిర్యాల, హాజీపూర్ మండలానికి చెందిన 138 మంది లబ్ధిదారులకు విలువైన 138,16008 రూపాయల కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను లబ్దిదారులకు అందజేసిన మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, సంబంధిత అధికారులు. సీఎం సహాయనిధి ద్వారా ఆపదలో ఉన్న ప్రజలకు అండగా నిలబడటం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు గారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు మాట్లాడుతూ ప్రజల కష్టసుఖలు తెలుసుకొని, సమస్యలను పరిష్కరిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు శ్రీమతి శ్రీ కొక్కిరాల సురేఖ, దేవాపూర్ అదాని సిమెంట్ కంపెనీ యూనియన్ అధ్యక్షులు కొక్కిరాల సత్యపాల్ రావు, సంబంధిత అధికారులు, తాజా మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, మహిళా నాయకురాలు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# మంచిర్యాల కార్పొరేషన్‌లో ఎగిరేది కాషాయజెండానే

## - బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి

**మంచిర్యాల, డిసెంబర్ 31, ప్రభాతవార్త**

మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలు త్వరలో జరగనున్న నేపథ్యంలో బుధవారం బీజేపీ మంచిర్యాల జిల్లా కార్యాలయంలో బీజేపీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ అధ్యక్షతన జరిగిన మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ నాయకుల కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి పాల్గొని, మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికలు ఎప్పుడు జరిగినా గెలిచేది బీజేపీ పార్టీ మాత్రమే అని అన్నారు. గత రెండు సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్‌లో ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయని అన్నారు. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్‌గా ఏర్పడినప్పటికీ శాశ్వత డంపింగ్ యార్డ్ లేక వార్డుల్లో ఎక్కడి చెత్త అక్కడే పేరుకుపోతుంది అని అన్నారు. వరద ముంపు ప్రాంతాల్లో ఇప్పటికీ శాశ్వత పరిష్కారం చూపలేదని అన్నారు. అదే విధంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. మంచిర్యాల మునిసిపల్ కార్పొరేషన్ ను బీజేపీ పార్టీ కైవసం చేసుకోవడం ఖాయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో గాజుల ముఖేష్ గౌడ్, అమిరిశెట్టి రాజ్ కుమార్, సత్రం రమేష్, కుర్రె చక్రవర్తి, రంగ శ్రీశైలం, వంగపల్లి వెంకటేశ్వర్ రావు, ఎనగందుల కృష్ణ మూర్తి, మోటపలుకుల తిరుపతి, బియ్యాల సతీష్ రావు, జోగుల శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.



## మాంటిసోరి హైస్కూల్లో రంగవల్లి కార్యక్రమం

**మందమర్రి, డిసెంబర్ 31, ప్రభాతవార్త**

మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణ మాంటిసోరి హైస్కూల్లో ప్రతి సంవత్సరం డిసెంబర్ 31 నాడు పాఠశాల ఉపాధ్యాయులు రంగవల్లి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాలలోని విద్యార్థులు అందరూ ఉత్సాహంగా పాల్గొని దిగ్విజయం చేయడం జరిగింది. రంగవల్లి కార్యక్రమంలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేసి విద్యార్థులు అందరూ కూడా గత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ నూతన సంవత్సరాన్ని ఆహ్వానిస్తూ కేకులు కట్ చేసి ఉపాధ్యాయులతో వారి తల్లిదండ్రులతో సంబరాలు చేసుకన్నారు. ఈ సందర్భంగా స్కూలు కరస్పాండెంట్ పోల్ శ్రీనివాస్ మాట్లాడుతూ మందమర్రి పట్టణ ప్రజలకు శ్రేయోభిలాషులకు విద్యార్థులకు విద్యార్థులకు తల్లిదండ్రులకు నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.




సైకిల్ పంపిణీ చేస్తున్న వాసవి క్లబ్ సభ్యులు

## వాసవి విజయం ఆధ్వర్యంలో సైకిల్ పంపిణీ

**మంచిర్యాల, డిసెంబర్ 31, ప్రభాతవార్త**

మారుమూల గ్రామమైన నెన్నెల మండలంలోని మైలారం ఉన్నత పాఠశాలలో దూరం నుండి వచ్చే బాలికల కొరకు వాసవి విజయం టీచర్స్ క్లబ్ మంచిర్యాల సభ్యులు రెండు సైకిళ్లను అందజేశారు. ఈ కార్యక్రమం వారి అధ్యక్షతన జరిగిన చిట్టచివరి కార్యక్రమం బాలికల విద్య కొరకు మన క్లబ్ తరఫున రెండు సైకిళ్ళు ఇవ్వడం జరిగిందని, ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి కోశాధికారితో పాటు జోన్ చైర్ పర్సన్ నార్ల సరిత రీజనల్ చైర్ పర్సన్ కేశెట్టి వంశీకృష్ణ మండల విద్యాధికారి చంద్రశేఖర్ రెడ్డి పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు. వాసవి విజయం టీచర్స్ క్లబ్ తరఫున ఈ సంవత్సరం ఎన్నో కార్యక్రమాలు సేవా కార్యక్రమాలు దిగ్విజయంగా చేయడం జరిగింది. ఈ కార్యక్రమాలు అన్నింటికీ సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పి ఎస్ టి వాసవి విజయం టీచర్స్ క్లబ్ మంచిర్యాల సభ్యులు పాల్గొన్నారు

## మేకలు గొర్రెలకు నట్టల నివారణ మందులు

**పెంచికల్ పేట్, డిసెంబర్ 31, ప్రభాతవార్త :**

గొర్రెలు మేకల ఆరోగ్య సంరక్షణ లక్ష్యంగా ప్రభుత్వం నిర్వహిస్తున్న ఉచిత నట్టల నివారణ కార్యక్రమాన్ని బుధవారం మండలంలోని లోడ్పల్లి, కొండపల్లి గ్రామాల్లో పశువైద్య అధికారి డాక్టర్ రాకేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గొర్రెలు, మేకలకు వచ్చే వ్యాధుల నివారణకు నట్టల మందులు వేశారు. కార్యక్రమంలో లోడ్పల్లి, కొండపల్లి గ్రామాల సర్పంచులు జాజిమొగ్గ సుజాత, అన్నం రుక్మబాయి పాల్గొని రైతులకు ప్రభుత్వం అందిస్తున్న పశుసంరక్షణ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో గొర్రెలు మేకల యజమానులు, పశువైద్య సిబ్బంది శివ, శేఖర్ పాల్గొన్నారు.



# క్రీడలతోనే మానసిక ఉల్లాసం, శారీరక దృఢత్వం

### శ్రీరాంపూర్‌లో ముగిసిన కంపెనీ స్థాయి క్రీడా పోటీలు - విజేతలకు బహుమతులు ప్రదానం చేసిన ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్

**నస్పూర్, డిసెంబర్ 31, ప్రభాతవార్త**

క్రీడలు ఉద్యోగులలో శారీరక దృఢత్వాన్ని పెంపొందించడమే కాకుండా, మానసిక స్థైర్యాన్ని, జట్టు భావనను పెంపొందిస్తాయని శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ అన్నారు. శ్రీరాంపూర్ ఏరియా శాంతి మైదానంలో వర్క్స్ పీపుల్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కంపెనీ స్థాయి అథ్లెటిక్స్, త్రోబాల్, స్విమ్మింగ్ క్రీడా పోటీల ముగింపు వేడుకలు బుధవారం అత్యంత వైభవంగా జరిగాయి. వివిధ ఏరియాల నుంచి తరలివచ్చిన క్రీడాకారులు ఈ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొని తమ నైపుణ్యాన్ని ప్రదర్శించారు. ఈ వేడుకలకు శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై, వివిధ విభాగాల్లో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు ట్రోఫీలు, పతకాలు, ప్రశంసా పత్రాలను అందజేశారు. అనంతరం జనరల్ మేనేజర్ మాట్లాడుతూ.. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని, అయితే క్రీడాకారులు ప్రదర్శించే క్రమశిక్షణ, పట్టుదల, క్రీడా స్ఫూర్తి అత్యంత కీలకమని పేర్కొన్నారు. ఇక్కడ ప్రదర్శించిన ప్రతిభను రాబోయే కోల్ ఇండియా స్థాయి పోటీల్లోనూ ప్రదర్శించి సంస్థకు గర్వకారణంగా నిలవాలని ఆకాంక్షించారు. పోటీల్లో ఓడిపోయిన వారు నిరుత్సాహపడకుండా, నిరంతర సాధనతో భవిష్యత్తులో విజయాలు సాధించాలని పిలుపునిచ్చారు. క్రీడలు ఉద్యోగులలో శారీరక దృఢత్వాన్ని పెంపొందించడమే కాకుండా, మానసిక స్థైర్యాన్ని, జట్టు భావనను పెంపొందిస్తాయని ఆయన తెలిపారు. ఇటువంటి పోటీల వల్ల సంస్థలో ఆరోగ్యకరమైన వాతావరణం ఏర్పడుతుందని, క్రీడల అభివృద్ధికి యాజమాన్యం ఎల్లప్పుడూ పూర్తి సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారు. ఇదే సందర్భంలో ఉద్యోగులందరికీ ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ, రాబోయే ఏడాది అందరి జీవితాల్లో సుఖసంతోషాలు నింపాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటు జీఎం, స్పోర్ట్స్ వైస్ ప్రెసిడెంట్ ఎన్. సత్యనారాయణ, గుర్తింపు సంఘం బ్రాంచ్ సెక్రటరీ బాజీ సైదా, అధికారుల సంఘం శ్రీరాంపూర్ ఏరియా అధ్యక్షులు కే. వెంకటేశ్వర్ రెడ్డి, డీజీఎం (పర్సనల్), చీఫ్ కోఆర్డినేటర్ ఎస్. అనిల్ కుమార్, స్పోర్ట్స్ సెక్రటరీ సృజన్ పాల్ స్పోర్ట్స్ సూపర్వైజర్ చాట్ల అశోక్, జాన్ వెస్లీ, పర్సా శ్రీనివాస్, ఎం. నరేందర్ రెడ్డి, సిహెచ్. రమేష్, కోఆర్డినేటర్ ఎస్. నరసయ్య, జనరల్ కెప్టెన్ శ్రీనివాస్, ఇండోర్ కెప్టెన్ తోట సురేష్, వివిధ ఏరియాల కోఆర్డినేటర్లు, క్రీడాకారులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




విజేతలతో జీఎం మునిగంటి శ్రీనివాస్, యూనియన్ నాయకులు, అధికారులు

## అంగన్వాడీలో ఆరోగ్యలక్ష్మి సమావేశం

**పెంచికల్ పేట్, డిసెంబర్ 31, ప్రభాతవార్త :**



పెంచికల్ పేట్ అంగన్వాడీ కేంద్రంలో బుధవారం ఆరోగ్యలక్ష్మి అంగన్వాడీ స్థాయి పర్యవేక్షణ సహాయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్ మాట్లాడుతూ గర్భం నిర్ధారణ అయినా వెంటనే అంగన్వాడీ కేంద్రంలో పేరు నమోదు చేసుకోవాలని, బిడ్డ పుట్టిన గంటలోపు ముర్రుపాలు పట్టించాలని, పిల్లలకు ఆరు నెలల వరకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉస్మాన్, ఉప సర్పంచ్ శేఖర్, కార్యదర్శి అర్చన, ఉపాధ్యాయురాలు మూనా, వార్డు సభ్యులు తోగయ్య తదితరులు పాల్గొన్నారు.



పదవి విరమణ పొందిన ఉద్యోగులను సన్మానించిన జిఎం, అధికారులు

## పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు సన్మానం

**తాండూర్, డిసెంబర్ 31, ప్రభాతవార్త :**

సింగరేణి సంస్థలో మూడు దశాబ్దాలకు పైగా పని చేసి పదవీ విరమణ పొందిన ఉద్యోగులు చింతకింది వెంకటేశం, రాంపల్లి సీతారాంలకు బుధవారం సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన బెల్లంపల్లి ఏరియా జిఎం మాట్లాడుతూ పదవి విరమణ పొందిన ఉద్యోగం విశ్రాంత జీవితాన్ని ఆనందంగా గడపాలని, కొడుకులు,కూతుర్లు తల్లిదండ్రులను జాగ్రత్త గా చూసుకోవాలని అన్నారు. ఉద్యోగుల ఆదర్శ వంతమైన జీవితం వారి వారసులను ఉన్నత స్థానం లో నిలుపుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచి కార్యదర్శి ఎస్ తిరుపతి, అధికారుల సంఘం అధ్యక్షుడు, మచ్చగిరి నరేందర్ ,సింగరేణి సేవా సమితి అధ్యక్షురాలు పద్మ విజయ భాస్కర్ రెడ్డి, ఏరియా ఇంజినీర్ కృష్ణ మూర్తి, ఎస్ ఓ టు జి ఎం రాజమల్లు,గోలేటి ఓసిపి పిఒ ఉమాకాంత్, డీజీఎం ఉజ్వల్ కుమార్ బెహరా, పర్సనల్ హెచ్ఓడి ఎం శ్రీనివాస్, ఫైనాన్స్ మేనేజర్ రవికుమార్, సీనియర్ పర్సనల్ అధికారి డి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



చీరలను పంపిణీ చేస్తున్న ఎల్లూర్ సర్పంచ్ చప్పిడి రవి

## మహిళా సమైక్య ఆధ్వర్యంలో ఇందిరమ్మ చీరల పంపిణీ

**పెంచికల్ పేట్, డిసెంబర్ 31, ప్రభాతవార్త :**

పెంచికల్ పేట్ మండలంలోని ఎల్లూర్, ఎల్కపల్లి గ్రామపంచాయితీలలో బుధవారం మహిళా సమైక్య ఆధ్వర్యంలో ఇందిరమ్మ చీరల పంపిణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు చప్పిడి రవి, భక్తు రాంచందర్ పాల్గొని మహిళా సమైక్య సభ్యులకు ఇందిరమ్మ చీరలను పంపిణి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మహిళలు ఆర్థికంగా, సామాజికంగా మరింత బలపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం అశోక్, పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, నాయకులు మధుకర్, నగేష్, వెంకటేష్, మహిళలు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యాలయంలో పౌరహక్కుల దినోత్సవం

**పెంచికల్ పేట్, డిసెంబర్ 31, ప్రభాతవార్త :**

సమాజంలోని ప్రతి పౌరుడు రాజ్యాంగం కల్పించిన హక్కులను తెలుసుకుని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఎల్లూర్ గ్రామ సర్పంచ్ చప్పిడి రవి అన్నారు. పౌరహక్కుల దినోత్సవం (సివిల్ రైట్స్ డే) సందర్భంగా బుధవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రజలకు అవగహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ కుల, మత, లింగ భేదం లేకుండా ప్రతి పౌరుడికి సమాన హక్కులు ఉన్నాయని, వాటి పరిరక్షణే ప్రజాస్వామ్యానికి బలమన్నారు. పౌరహక్కులపై అవగాహన పెరిగితేనే సామాజిక న్యాయం సాధ్యమవుతుందాని తెలిపారు. ఈ కార్యక్రమంలో గిర్దావర్ రాజేశ్వర్, కార్యదర్శి చంద్రయ్య, వార్డు సభ్యులు ప్రజలు పాల్గొన్నారు.



# అభివృద్ధి పనులపై ప్రచారం అవుతున్న అంశాలు అవాస్తవం

## ఎవరికైనా ఏమైనా అనుమానం ఉంటే క్షేత్రస్థాయిలో నివృత్తి చేస్తాం : మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

నస్పూర్, డిసెంబర్ 31, ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జల్ సంచాయి జన బాగీదారి కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా ఎంపికై అవార్డు పొందిందని, సోషల్ మీడియాలో జిల్లాలో జరిగిన అభివృద్ధి పనులపై సోషల్ మీడియాలో ప్రచారం అవుతున్న అంశాలు పూర్తిగా అవాస్తవమని, ఈ విషయంలో ఎవరికైనా ఏమైనా అనుమానం ఉంటే క్షేత్రస్థాయిలో నివృత్తి చేస్తామని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని మందమర్రి మండలం పొన్నారం గ్రామపంచాయతీ పరిధిలో పర్యటించి అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జల్ సంచాయి జన బాగీదారి కార్యక్రమంలో భాగంగా జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులపై సంబంధిత అధికారులు, సిబ్బంది కష్టపడి పని చేస్తేనే జాతీయస్థాయిలో గుర్తింపు లభించి జిల్లాకు అవార్డు వచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా సిఎస్ఆర్, డిఎంఎఫ్టి నిధులతో అభివృద్ధి పనులు చేపట్టి పనుల పురోగతి ఫోటోలను సంబంధిత పోర్టల్‌లో అప్‌లోడ్ చేయడంతో



పాటు పనుల జియో టాగింగ్ జరిగిందని తెలిపారు. జిల్లాలో జరిగిన అభివృద్ధి పనులపై నెల రోజుల పాటు కేంద్ర ప్రభుత్వ బృందం రాండం విజిట్ చేసి పనులను నిర్ధారించిన తరువాత ఫోటోలు అప్ లోడ్ చేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ సహాయం లేకుండా ప్రజలు వ్యక్తిగతంగా చేసుకున్న పనులకు సంబంధించి పబ్లిక్ పోర్టల్‌లో ఫోటోలు అప్‌లోడ్ చేయవచ్చని, అంతేకాకుండా క్యాచ్ ద రైన్ పథకంలో సైతం పథకానికి సంబంధించిన ఫోటోలను అప్‌లోడ్ చేయవచ్చని, ఈ క్రమంలో ఎవరైనా తప్పుగా పోర్టల్‌లో ఫోటో అప్‌లోడ్ చేయవచ్చని తెలిపారు. జల్ సంచాయి జన బాగీదారి కార్యక్రమంలో పనులు పూర్తి స్థాయిలో జరిగి ఎం.బి., మస్టర్‌లను నిర్ధారించిన అనంతరం ఫోటోలు అప్‌లోడ్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో సోషల్ మీడియాలో వస్తున్న ఫోటోలకు, అవార్డుకు ఎలాంటి సంబంధం లేదని తెలిపారు. సోషల్ మీడియాలో ఉద్దేశపూర్వకంగా జిల్లా యంత్రాంగానికి అప్రతిష్ట తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్నారని, ప్రజలు అవాస్తవాలను నమ్మవద్దని, అవాస్తవ వార్తలను ఎవరు ప్రచారం చేయవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



సులాభ్ కాంప్లెక్స్‌ను ప్రారంభిస్తున్న జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే, అదనపు కలెక్టర్ దీపక్ తివారి, ఎమ్మెల్యే కోవ లక్ష్మి

## సులభ్ కాంప్లెక్స్‌ను సద్వినియోగం చేసుకోవాలి

ఆసిఫాబాద్, డిసెంబర్ 31, ప్రభాతవార్త:

సులభ్ కాంప్లెక్స్ ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని బస్టాండ్ ఏరియాలోని ఆటో స్టాండ్ వద్ద వాల్మీకి సఫాయి కర్మచారి సేవా సంఘ్ ఆధ్వర్యంలో బిఒటి పద్ధతిలో నిర్మించిన సులభ్ కాంప్లెక్స్ ను జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి, ఆసిఫాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు కోవ లక్ష్మి, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వచ్ఛ మున్సిపాలిటీలో భాగంగా జిల్లా కేంద్రానికి వచ్చే ప్రజలు, వ్యాపారస్తులకు ఈ సులభ్ కాంప్లెక్స్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గజానన్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు

పెంచికల్‌పేట్, డిసెంబర్ 31, ప్రభాతవార్త :

పెంచికల్ పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలకు ఎస్సై అనిల్ కుమార్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ నూతన సంవత్సర వేడుకల పేరుతో చట్టాన్ని అతిక్రమించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఒక ప్రకటనలో తెలిపారు. రోడ్లపై పై మద్యం సేవించడం, డ్రాంక్ అండ్ డ్రైవ్ కు పాల్పడటం, ఇతరులను రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం వంటి చర్యలను ఏమాత్రం సహించబోమని కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు.

## మొదటి గ్రామసభ నిర్వహణ

సారంగాపూర్, డిసెంబర్31, ప్రభాతవార్త:

సారంగాపూర్ మండల కేంద్రంలో సర్పంచ్ కోనేర భూమన్న అధ్యక్షతన బుధవారం మొదటి గ్రామ సభ నిర్వహించారు. గ్రామ సభలో ప్రజలు తమ కాలనీలో ఉన్న సమస్యలను వినతి పత్రంలో సర్పంచ్‌కు అందించారు. ప్రజల నుండి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు మిషన్ భగీరథ తాగు నీరు ఎవరికీ సరిగ్గా రావడం లేదని, దీనికి తగిన పరిష్కారం చూపించాలని ప్రతి ఇంటికో నల్ల బిగించాలని కోరారు. డ్రైనేజీలు, మురికి నీరుతో నిల్వలు ఉంటున్నాయని సకాలంలో డ్రైనేజీలను మరమ్మతు చేపించాలని, చెత్తను ఎప్పటికప్పుడు గ్రామపంచాయతీ సిబ్బందితో తొలగించాలని కోరారు. ప్రతి కరెంట్ పోలుకు బల్బులు బిగించాలని ప్రజలు వినతి పత్రాలలో తెలిపారు. సర్పంచ్ స్పందించి తప్పకుండా సమస్యలని పరిష్కరిస్తామని సభాముఖంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కృష్ణారెడ్డి, వార్డ్ సభ్యులు దొడ నర్సయ్య, కుందేటి సత్యనారాయణ, పిల్లి సంతోష్, స్పెషల్ ఆఫీసర్ గ్రామ కార్యదర్శి నాయకులు భోల్లడి నారాయణరెడ్డి, భోల్లోజి నర్సయ్య, వీరయ్య, జగదీష్, ఆరోగ్య సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



సర్పంచ్‌కు వినతి పత్రం అందజేస్తున్న గ్రామస్తులు

## గొర్రెలకు నట్టల నివారణ మందు పంపిణీ

సారంగాపూర్, డిసెంబర్ 31, ప్రభాతవార్త

మండలంలోని తాండ్ర(జి) గ్రామంలో బుధవారం గ్రామ సర్పంచ్ వెన్నెల నర్సయ్య గొర్రెలకు, మేకలకు నట్టల నివారణ మందును పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. పశువైద్యాధికారి నందకుమార్ 8 వందల గొర్రెలకు నట్టల నివారణ మందును వేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతు పశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఉచితంగా అందిస్తున్న నట్టల నివారణ మందును ప్రతి గొర్రెల, మేకల పెంపకందారులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రంలో ఉపసర్పంచ్ లక్ష్మీ గంగన్న, పశు వైద్య అసిస్టెంట్ మల్లికార్జున్, ఎస్.ఓ దీలిఫ్, గోపాల మిత్ర సాగర్, రాజేందర్, పశు పోషకులు పాల్గొన్నారు.



మేకలకు నట్టల నివారణ మందును వేస్తున్న సర్పంచ్ వెన్నెల నర్సయ్య



ఇండ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేస్తున్న ఎంఎల్ఏ హరీష్‌బాబు

## లబ్ధిదారులకు ఇండ్ల మంజూరు పత్రాలు పంపిణీ

బెజ్జూర్, డిసెంబర్ 31, ప్రభాతవార్త :

బెజ్జూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో బుధవారం 66 మంది గిరిజన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను ఎంఎల్ఏ డా.పాల్వాయి హరీష్ బాబు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు అందరూ వెంటనే ఇళ్ల పనులు మొదలుపెట్టాలని లేని పక్షంలో వారి మంజూరు పత్రాలు రద్దుచేసి వేరే వారికి ఇండ్లు కేటాయించడం జరుగుతుందని తెలియజేశారు. కేవలం గిరిజనుల కోసమే తాను ముఖ్యమంత్రి గారితో మాట్లాడి 500 అదనపు ఇండ్లు మంజూరు చేయించానని, గిరిజనులు శాశ్వత నీడ పొందేందుకు సహకరిస్తున్నామని తెలియజేశారు. అలాగే మండలంలో ఉన్న పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రామ్మోహన్ రావు, ఎంపీఓ శ్రీనివాస్, సర్పంచులు తేలె సుశీల, నందిపేట రాజయ్య, దుర్గం సరోజ, మన్నెంపల్లి మల్లేష్, కుమ్మరి రామకృష్ణ, సోయం చిన్నయ్య, పెగడపల్లి సరిత, కొడిపే శంకర్, సెండే పద్మ, బండి సోనా, తొర్రెం చిరంజీవి, వడ్డేపల్లి లావణ్య, ఏనుక శ్రీహరి, బుజాడి అనసూయ, మండల అధ్యక్షులు జాడి తిరుపతి, మాజీ ఎంపిపి కొప్పుల శంకర్, భాజపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## డీఆర్‌సీ కార్యాలయంలో మండల స్థాయి గణిత ప్రతిభ పరీక్ష

కాగజ్‌నగర్ రూరల్, డిసెంబర్ 31, ప్రభాతవార్త :

కొమరంభీం ఆసిఫాబాద్ జిల్లా శాఖ వారి ఆధ్వర్యంలో డీఆర్‌సి కాగజనగర్ లో బుధవారం మండల స్థాయి గణిత ప్రతిభ పరీక్ష నిర్వహించారు. పరీక్ష పత్రాలను స్థానిక మండల విద్యాశాఖ అధికారి వాసాల ప్రభాకర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణితం పట్ల పిల్లలో ఆసక్తి, అభిరుచి కల్పించడానికి తెలంగాణ గణిత ఫోరం చేస్తున్న కృషి అభినందనీయం అని, నేడు శాస్త్ర సాంకేతిక రంగాల్లో అభివృద్ధికి గణితమే మూల కారణమని అన్నారు. మండల స్థాయిలో నిర్వహించిన ప్రతిభ పరీక్షలో తెలుగు మీడియంలో చకినాల కార్తిక్ (జడ్‌పిఎస్‌ఎస్ రాస్పల్లి), ఎం.ప్రశాంత్, ఎం. రాంచరణ్ (జడ్పిఎస్ఎస్ బాయ్స్ కాగజ్‌నగర్), ఇంగ్లీష్ మీడియంలో అచల్ సాయి (జడ్పిఎస్ఎస్ పెట్రోల్‌పంప్) ఎస్. ఉమామహేశ్వర్ (జడ్పిఎస్ఎస్ చింతగూడ), రెహమాన్ బేగ్ (తెలంగాణ మైనార్టీ స్కూల్), డి.తిరుమల(జడ్పిఎస్ఎస్ పెట్రోల్‌పంప్) ప్రతిభ కనబర్చి జిల్లా స్థాయికి ఎంపికైనటున్ల తెలిపారు. వీరు జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ లో పాల్గొంటారని ఫోరం సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్, గణిత ఫోరం జిల్లా బాధ్యులు దుర్గం మోహన్, సాబీర్, కృష్ణ,స్వాతి తదితరులు పాల్గొన్నారు..




పరీక్ష పత్రాలను ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలి

★ జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**ఆసిఫాబాద్, డిసెంబర్ 31, ప్రభాతవార్త:**

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకుని సాధించే దిశగా ఏకాగ్రతతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భావన సమావేశం మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి, ఆసిఫాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు కోవ లక్ష్మి లతో కలిసి మహిళా శిశు సంక్షేమ శాఖ, జిల్లా మహిళా సాధికారత కేంద్ర సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన వీర్ బాల్ దివస్ కార్యక్రమానికి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదల, క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలని, ఉన్నత లక్ష్యాలను ఎంచుకుని వాటిని సాధించే దిశగా ఏకాగ్రతతో కృషి చేయాలని తెలిపారు. 3 శతాబ్దాల క్రింద సిక్కు బాలురు చేసిన త్యాగానికి గుర్తుగా కేంద్ర ప్రభుత్వం 2022 సంవత్సరం నుండి దేశవ్యాప్తంగా డిసెంబర్ 26వ తేదీన వీర్ బాల్ దివస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని తెలిపారు. విద్యార్థులు చదువుతోపాటు ఇతర రంగాలలో రాణించాలని, ఎవరైనా ఆపదలో ఉంటే వారిని రక్షించేందుకు ప్రయత్నం చేయాలని తెలిపారు. ఆసిఫాబాద్ శాసనసభ్యులు మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టపడి చదివి భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. సిక్కు బాలురు చూపించిన తెగింపు, త్యాగం, స్ఫూర్తిని ప్రతి ఒక్కరు ఆచరించాలని తెలిపారు. అనంతరం పాఠశాలలు, కళాశాలలో విద్యార్థులకు నిర్వహించిన క్విజ్, ఉపన్యాస, వ్యాసరచన, రంగోలి, చిత్రలేఖనం పోటీలలో గెలుపొందిన విజేతలకు ప్రశంసా పత్రం, జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి ఆడెపు భాస్కర్, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి లక్ష్మీనారాయణ, బాలల సంరక్షణ అధికారి మహేష్, జిల్లా మహిళా సాధికారత కేంద్రం సమన్వయకర్త శారద, సభ్యులు రాణి, మమత, సచ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


గెలుపొందిన విజేతలకు ప్రశంసా పత్రం, జ్ఞాపికలు అందజేస్తున్న జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే


పోస్టర్లు విడుదల చేస్తున్న జనసేన పార్టీ నాయకులు

## ఛలో కొండగట్టు సభ విజయవంతం చేయండి

**కాగజ్‌నగర్ రూరల్, డిసెంబర్ 31, ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్ర నాయకులు శ్రీ రామ్ తాల్లూరి, సాగర్ నేమురి శంకర్ గౌడ్, మహేందర్ రెడ్డి, మంథని నియోజకవర్గఇంచార్జ్ ఉమ్మడి ఆదిలాబాద్ నాయకులు మాయ రమేష్ ఆధ్వర్యంలో ఛలో కొండగట్టు పోస్టర్లు విడుదల చేశారు. సిర్పూర్ నియోజకవర్గం కాగజ్‌నగర్ పట్టణంలోని ఆంజనేయస్వామి మందిరంలో ఛలో కొండగట్టు సభ విజయ వంతం చేయాలనీ కోరారు. జనసేన పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ రానున్న సందర్భంగా కొండగట్టు అంజన్న సన్నిధిలో 96 సత్రం గదుల కొరకు 35.19 కోట్లు భూమి పూజ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. జనసేన పార్టీ నాయకులు పోతుల ప్రవీణ్ వినేష్ రెడ్డి అల్లూరి సాయి ఆధ్వర్యంలో చలో కొండగట్టు కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమనికి చెట్టి రాజేష్ బాలేష్ సాయి చరణ్ అనిల్ చందు లడ్డు సాయికిరణ్ అరుణ్ పండు గణేష్ పెరుగు మనీష్ పాల్గొన్నారు..


శేఖర్‌ను సన్మానిస్తున్న విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు

## ఆర్మీలో ఉద్యోగం సాధించిన యువకుడు

**సారంగాపూర్, డిసెంబర్ 31, ప్రభాతవార్త:**

మండలంలోని కౌట్ల(బి) గ్రామానికి చెందిన వేములవాడ మల్లేష్, లావణ్య దంపతుల కుమారుడు శేఖర్ అగ్నిపత్‌లో ఎంపికైనారు. ఇతను బెంగళూరులో శిక్షణ పొంది, ప్రస్తుతం శ్రీనగర్‌లో ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా శేఖర్‌ను గ్రామ విశ్వబ్రాహ్మణ సంఘ సభ్యులు శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ నాయకులు నారాయణ, జగన్నాథం, ఆనంద్, ప్రవీణ్, సాయి, తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణ ప్రాజెక్టు కుడి ఎడమ కాలువల నీటి విడుదల

**సారంగాపూర్, డిసెంబర్ 31, ప్రభాతవార్త:**

మండలంలోని స్వర్ణ ప్రాజెక్ట్ కుడి, ఎడమ కాలువల నీటిని విడుదల చేశారు. ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి ఆదేశానుసారం మండల బిజెపి నాయకుల ఆధ్వర్యంలో నీటిని విడుదల చేశారు. యేసంగి వరి నాట్లకు సిద్ధమవుతున్న రైతన్నల కోరిక మేరకు నీటిని విడుదల చేయడం జరిగిందని ప్రాజెక్ట్ అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, వివిధ గ్రామాల సర్పంచులు కార్యకర్తలు, ప్రాజెక్ట్ సిబ్బంది, తదితరులు హాజరయ్యారు.





## ఉద్యోగ విరమణ పొందిన ఉపాధ్యాయురాలికి ఘన సన్మానం

**తాండూర్, డిసెంబర్ 31, ప్రభాతవార్త :**

మండలంలోని రేచిని జెడ్ పి ఎస్ ఎస్ లో పనిచేసి బుధవారం ఉద్యోగ విరమణ పొందిన పాదాల నాగమణి అనే ఉపాధ్యాయురాలిని ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయురాలికి పాఠశాల ఆవరణలో నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో విద్యార్థుల సాంస్కృతిక, సాంప్రదాయ నృత్యాలు అందరిని అలరించాయి. సర్పంచ్ పోతురాజుల రాంబాయి, రేచిని, తాండూర్ జెడ్పిహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు ప్రదీప్ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉపాధ్యాయురాలు నాగమణి శేష జీవితాన్ని ఆనందమయంగా, సంతోషంగా గడపాలని ఆకాంక్షించారు. ఉపాధ్యాయురాలిగా ఆమె చేసిన సేవలు మరువలేనివన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.


సర్పంచ్, ఉప సర్పంచులను సన్మానిస్తున్న వ్యాపారస్థులు

## సర్పంచ్, ఉప సర్పంచులను సన్మానించిన వ్యాపారస్థులు

**కెరమెరి డిసెంబర్ 31 ప్రభాతవార్త:**

ఇటీవల నూతనంగా ఎన్నికైన కెరమెరి సర్పంచ్ పెందోర్ ఆనందరావు, ఉప సర్పంచ్ వాగ్మరే శ్రీకాంత్ లకు బుధవారం కెరమెరి మండల కేంద్రంలో కిరాణా అసోసియేషన్ ప్రముఖ వ్యాపారస్థులు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. నూతన సర్పంచ్, ఉప సర్పంచులను శాలువాలతో సన్మానించారు. మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సర్పంచ్ మాట్లాడుతూ.. అన్నివేళలా అందుబాటులో ఉంటానని, ఏ సమస్య వచ్చిన పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. పరస్పర సహాయసహకారాలు ఉండాలని కోరారు. కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారస్థులు యూసుఫ్, బుపేందర్, రామారావు, ఎల్లప్ప, మధుకర్, జగన్, ఏజాజ్, పయ్యాజ్, ముస్సా, శ్రీనివాస్, శంకర్, గణేష్, రామకృష్ణ, వెంకటస్వామి, సుధాకర్, వికార్, ఫారిద్, నిషార్, తులసి, సునీల్, బాషీర్, కిరాణా అసోసియేషన్ సభ్యులు, వ్యాపారస్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను అందజేసిన ఎమ్మెల్యే

**సిర్పూర్ (టి), డిసెంబర్ 31, ప్రభాతవార్త :**



మండల కేంద్రంలోని రైతు వేదికలో బుధవారం 19 మంది గిరిజన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ లబ్ధిదారులు అందరూ వెంటనే ఇళ్ల పనులు మొదలుపెట్టాలని లేని పక్షంలో వారి మంజూరు పత్రాలు రద్దుచేసి వేరే వారికి ఇండ్లు కేటాయించడం జరుగుతుందని తెలియజేశారు. కేవలం గిరిజనుల కోసమే తాను ముఖ్యమంత్రి మాట్లాడి 500 అదనపు ఇండ్లు మంజూరు చేయించానని, గిరిజనులు శాశ్వత నీడ పొందేందుకు సహకరిస్తున్నామని తెలియజేశారు. అలాగే మండలంలో ఉన్న పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ వినోద్, మండల అధ్యక్షురాలు సర్పంచ్ లావణ్య, సర్పంచ్లు ఒడ్డేటి నాగమణి, రాచర్ల రజిని, సంతోష్, రాందాస్, మానేపల్లి శ్రీను, సవంతబాయి, ఉప సర్పంచ్లు, భాజపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల పత్రాల పంపిణీ

### 63 మంది గిరిజన లబ్ధిదారులకు పత్రాలు అందజేత

**చింతలమానేపల్లి, డిసెంబర్ 31,ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని బాలాజీ అనుకోడ రైతు వేదికలో నిర్వహించిన కార్యక్రమంలో సిర్పూర్ శాసనసభ్యులు డా. పాల్వాయి హరీష్ బాబు 63 మంది గిరిజన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, లబ్ధిదారులు వెంటనే ఇళ్ల నిర్మాణ పనులు ప్రారంభించి త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. గిరిజనుల శాశ్వత నివాస అవసరాలను దృష్టిలో ఉంచుకుని ముఖ్యమంత్రి వద్ద ప్రత్యేకంగా చర్చించి 500 అదనపు ఇండ్ల మంజూరు చేయించామని తెలిపారు. గిరిజనులు శాశ్వత నీడ పొందేలా ప్రభుత్వం పూర్తిస్థాయిలో సహకరిస్తోందన్నారు. అలాగే మండలంలో పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సుధాకర్ రెడ్డి, ఎస్ఐ నరేష్, సర్పంచ్లు ఎర్గటి శ్యామ్ రావు, జంగంపల్లి అంకులు, బుర్రి భిక్షపతి, భాజపా జిల్లా అధ్యక్షులు ధోని శ్రీశైలం, మాజీ జడ్పీటీసీ ఎల్ములే మల్లయ్య, ఉప సర్పంచ్లు, భాజపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


ఇందిరమ్మ ఇండ్ల పత్రాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు

# రహదారి భద్రత మాసోత్సవాలను విజయవంతం చేయాలి

**ఆసిఫాబాద్, డిసెంబర్ 31,ప్రభాతవార్త**

రహదారి భద్రతా మాసోత్స వాలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశం మందిరంలో జనవరి 1, 2026 నుండి 31 వరకు జిల్లాలో రహదారి భద్రత మాసోత్స వాల నిర్వహణపై జిల్లా ఎస్పి నితిక పంత్ తో కలిసి పోలీస్, రెవెన్యూ, జాతీయ రహదారులు, పలు శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రహదారి భద్రత మాసోత్స వాలను అధికారులు సమన్వయంతో విజయవంతం చేయాలని తెలిపారు. ప్రతి పాఠశాలలో, కళాశాలలో రోడ్డు భద్రత, రహదారి నియమాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, వాహనాల డ్రైవర్లు, టాక్సీ డ్రైవర్లు, ఆటో డ్రైవర్లు, ద్విచక్ర వాహన చోదకులకు వాహన వేగ నియంత్రణ, సీట్ బెల్టు, హెల్మెట్ ధరించడం, మద్యం తాగి వాహనం నడపడం వలన కలిగే నష్టాలపై అవగాహన కల్పించాలని తెలిపారు. పాఠశాలలో, కళాశాలలో రహదారి భద్రతపై విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్ పోటీలు నిర్వహించాలని తెలిపారు. జాతీయ రహదారుల సంస్థ అధికారులు జాతీయ రహదారులపై ప్రమాద ప్రాంతాలను గుర్తించి వేగ నియంత్రణ కొరకు ఏర్పాట్లు చేయాలని, వాహన చోదకులకు అర్థమయ్యే విధంగా బోర్డులు, సూచికలు ఏర్పాటు చేయాలని తెలిపారు. అంబులెన్స్ అందుబాటులో ఉండే విధంగా అధికారులు పర్యవేక్షించాలని, రహదారులు భవనాలు, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు తమ పరిధిలోని రహదారులలో ప్రమాదాలు జరగకుండా అవసరమైన మరమ్మత్తులు చేపట్టాలని తెలిపారు. నెల రోజులపాటు జిల్లాలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఎస్పి మాట్లాడుతూ జిల్లాలో ప్రమాదాలు జరిగే 10 బ్లాక్ స్పాట్లను గుర్తించామని, 2024 సంవత్సరం కంటే 2025 సంవత్సరంలో ప్రమాదాల సంఖ్య తగ్గిందని తెలిపారు. ఎక్కడికక్కడ తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని, పోలీస్ సిబ్బంది సమన్వయం చేసుకుని రహదారి భద్రత మాస ఉత్స వాలను విజయవంతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ రహదారుల సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ అజయ్ మణికుమార్, కాగజ్ నగర్ డి.ఎస్.పి., సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే, జిల్లా ఎస్పీ నితికా పంత్

# అపాయింట్‌మెంట్ అయిన చోటే పదవి విరమణ

**రామకృష్ణాపూర్, డిసెంబర్ 31, ప్రభాతవార్త**

పట్టణానికి చెందిన బూరుగుపల్లి రామకృష్ణమూర్తి ఫిట్టర్‌గా సి.హెచ్.పిలో అపాయింట్‌మెంట్ అయిన చోటే బుధవారం పదవి విరమణ పొందాడు. ఆర్.కె.పి సి.హెచ్.పి ఇన్చార్జ్ ఎస్ ఈ చంద్రమోళి, యూనియన్ నాయకులు ఏఐటియుసి సెంట్రల్ సెక్రటరీ అక్బర్ ఆలీ సిహెచ్‌పి ఫిట్ కార్యదర్శి హరి రామకృష్ణ కమిటీ సభ్యులు, ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, పట్టణ ప్రజలు నాయకులు పాల్గొని ఘనంగా సన్మానించారు ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఏఐటీయూసీ సెంట్రల్ సెక్రెటరీ అక్బర్ ఆలీ మాట్లాడుతూ రామకృష్ణ మూర్తి సిఎస్‌పిలో అపాయింట్‌అయి ఇక్కడే పదవి విరమణ పొందడం చాలా అదృష్టం అని ఆయన సీఎస్పీకి ఎనలేని కృషి చేశారని, ఫిట్టర్‌గా ఆయన నిబద్ధత సేఫ్టీతో పనిచేశారని, సీఎస్పీ అభివృద్ధిలో తనవంతు పాత్ర పోషించారని అన్నారు.సీఎస్పీ అంటే దుర్గామాత నవరాత్రులకు పెట్టింది పేరని ఆ కార్యక్రమాలు అన్నిటినీ దగ్గరుండి నడిపించడం, అమ్మవారి కృప ఆయనకు ఎప్పుడు ఉంటుందని, అంతేకాకుండా పట్టణ ప్రజలకు ఆయన సుపరిచితుడు అని అన్నారు. ఎంతోమందికి మార్గదర్శిగా గురువుగా తనదైన ముద్రవేశారని పట్టణంలో ఆయన అంటూ తెలియని వారే లేరని,పదవి విరమణ అనంతరం ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో సుఖంగా ఉండాలని కోరుకున్నారు. సిహెచ్‌పి ఇన్చార్జ్ చంద్రమోళి మాట్లాడుతూ రామకృష్ణ మూర్తి తనకు కేటాయించిన పనిని తాను ఎప్పుడూ విస్మరించలేదని ఆయన ఎప్పుడు సేఫ్టీకి ప్రాధాన్యత ఇస్తూ చాలా చురుకుగా పనిచేసేవారని అన్నారు.ఆయన రేక్ లోడింగ్ సమయంలో డేమేరేజ్ పడకుండా తగు జాగ్రత్తలు తీసుకొని సేఫ్టీతో పని చేపించేవారని ఆయన సేవలు మరువలేని అని ఆయనను కొనియాడారు ఈ కార్యక్రమంలో సీఎస్పీ కార్మికులు మాదాసి వేణుగోపాల్, కోల మోహన్, సిరాజుద్దీన్, నరేందర్ రెడ్డి, కృష్ణస్వామి, శ్రీకాంత్, సామంతుల స్వామి, రాజమోళి, తిరుమల కొమురయ్య, పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.






# అధ్యాపకుల సమస్యల సాధనలో కీలక విజయం జి.ఓ నంబర్ 213

**- తెలంగాణ రాష్ట్ర గెజిటెడ్ లెక్చరర్ల సంఘం ప్రధాన కార్యదర్శి... కడారు సురేందర్ రెడ్డి**

**- లక్షెట్టిపేటలో తెలంగాణ రాష్ట్ర గెజిటెడ్ లెక్చరర్ల సంఘం కార్యవర్గ సమావేశం**

**లక్షెట్టిపేట, డిసెంబర్ 31, ప్రభాతవార్త**

లక్షెట్టిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలంగాణ రాష్ట్ర గెజిటెడ్ లెక్చరర్ల సంఘం (టిజి.సి.జి.టి.ఏ.) కార్యవర్గం మంచిర్యాల జిల్లా స్థాయి సమావేశం ఘనంగా నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర గెజిటెడ్ లెక్చరర్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.కడారు సురేందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ అధ్యాపకులు పిహెచ్.డి., ఎం.ఫిల్. అర్హతలతో పదోన్నతిపై ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్లుగా నియామకమైనప్పుడు ఇవ్వాల్సిన అడ్వాన్స్ ఇంక్రిమెంట్లపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని, జి.ఓ. నంబర్ 213 ద్వారా పిహెచ్.డి., ఎం.ఫిల్. విద్యార్హతలతో అసిస్టెంట్ ప్రొఫెసర్లు గా డిగ్రీ కళాశాలలో పదోన్నతి పొందిన జూనియర్ అధ్యాపకులకు కూడా నేరుగా నియామకం పొందిన అసిస్టెంట్ ప్రొఫెసర్లతో సమానంగా ప్రోత్సాహక ఇంక్రిమెంట్లు ఇవ్వడం మన సంఘం సాధించిన విజయమని పేర్కొన్నారు. దీనివల్ల రాష్ట్రవ్యాప్తంగా వందలాది మంది అర్హులైన అధ్యాపకులు ఆర్థికంగా ప్రయోజనం పొందుతారని తెలిపారు. లెక్చరర్లకు ప్రభుత్వం నుండి ఆర్థిక ప్రయోజనాలు కలిగించడమే లక్ష్యంగా సంఘం కృషి చేస్తుందని ప్రకటించారు. లెక్చరర్లు కళాశాలల బలోపేతానికి కృషి చేసి అడ్మిషన్లు పెంచాలని సూచించారు. సమాజానికి ఉత్తమ యువతను అందించిఅధ్యాపకులు విలువలను పెంచాలని సూచించారు. ఈ సందర్భంగా టి జి.సి.జి.టి.ఏ. రాష్ట్ర నాయకునికి మంచిర్యాల జిల్లా సభ్యులు ఘనంగా సన్మానం చేసి కృతజ్ఞతలు తెలిపారు. అంతకుముందు లక్షెట్టిపెట ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్టాఫ్ ఆద్వర్యంలో రాష్ట్ర నాయకునికి ఘన స్వాగతం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గెజిటెడ్ లెక్చరర్ల సంఘం (టి జి. సి. జి.టి. ఏ.) జోనల్ కార్యదర్శి జాడి శంకరయ్య, మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి కిషోర్ కుమార్, అధ్యక్షుడు. డా. తన్నీరు సురేష్ , చెన్నూరు కళాశాల ప్రిన్సిపాల్ డా. పట్వర్ధన్ సంఘం ప్రాథమిక సభ్యులు సత్య ప్రకాష్, తోట మహేష్, సంతోష్ కుమార్, తిరుపతి, నాగేశ్వర్, శ్రీనివాస్, గోపాలకృష్ణ పాల్గొన్నారు.



వార్త పత్రిక క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న డిఎస్పీ వహిదుద్దీన్

# డిఎస్పీ చేతుల మీదుగా నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

**కాగజ్‌నగర్, డిసెంబర్ 31, ప్రభాతవార్త :**

వార్త పత్రిక నూతన సంవత్సర క్యాలెండర్‌ను బుధవారం స్థానిక డీఎస్పీ కార్యాలయంలో కాగజ్‌నగర్ డిఎస్పీ వహిదుద్దీన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ వార్త పత్రిక సమాజానికి దర్పణంలాంటిదని ప్రజా సమస్యలను నిష్పక్షపాతంగా తెలియజేసే మాధ్యమమని అన్నారు. నూతన సంవత్సరంలో ప్రజల సంక్షేమానికి సంబంధించిన విషయాలను మరింత బాధ్యతతో ప్రజల ముందుకు తీసుకెళ్లాలని ఆయన ఆకాంక్షించారు. అంతకు ముందు డీఎస్పీని పాత్రికేయులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాగజ్‌నగర్ ఆర్‌సి రిపోర్టర్ బైరగోని రాజు, కాగజ్‌నగర్ రూరల్ రిపోర్టర్ జుమిడి రాజు, సిర్పూర్ (టి) రిపోర్టర్ బొడిగెల బాలప్రసాద్ గౌడ్, బెజ్జూర్ రిపోర్టర్ జొర్రీగల శ్రీనివాస్ పాల్గొన్నారు.

# నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్

**నిర్మల్‌రూరల్, డిసెంబర్ 31, ప్రభాతవార్త:**



నిర్మల్ జిల్లా ప్రజలందరికీ, జిల్లా అధికార యంత్రాంగానికి జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరం 2026 జిల్లా ప్రజల జీవితాల్లో శాంతి, సుఖసంతోషాలు, ఆరోగ్యం, అభివృద్ధిని తీసుకురావాలని ఆకాంక్షించారు. గత ఏడాదిలో జిల్లాలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలులో అధికారులు అంకితభావంతో పనిచేశారని ప్రశంసించారు. ప్రజల సహకారం, అధికారుల సమన్వయంతో జిల్లా వ్యవసాయం, విద్య, వైద్యం, మౌలిక వసతులు, సంక్షేమ రంగాల్లో గణనీయమైన పురోగతి సాధించిందని తెలిపారు. రాబోయే సంవత్సరంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి పూర్తిస్థాయిలో అందేలా అధికారులు మరింత బాధ్యతతో పనిచేయాలని సూచించారు. అలాగే ప్రజలు కూడా ప్రభుత్వ కార్యక్రమాలకు సహకరించి, జిల్లాను అన్ని రంగాల్లో ముందువరుసలో నిలిపేలా భాగస్వాములవ్వాలని పిలుపునిచ్చారు. నూతన సంవత్సరం సందర్భంగా జిల్లా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ, 2026 సంవత్సరం జిల్లాకు మరింత అభివృద్ధి, సమృద్ధిని తీసుకురావాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

# ఘనంగా రైతు దినోత్సవం వేడుకలు

**మందమర్రి, డిసెంబర్ 31, ప్రభాతవార్త**

మందమర్రి పట్టణ కేంద్రంలో గల శ్రీ చైతన్య పాఠశాలలో రైతు దినోత్సవం పురస్కరించుకొని రైతు దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించామని ప్రిన్సిపల్ ఎం. రమేష్ తెలియజేశారు. చిన్నారులు రైతుల వేషాధారణలో కూరగాయలను అమ్ముతు వివిధ కూరగాయలను పండించే విధానాన్ని చిన్నారులు వివరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ రమేష్ మాట్లాడుతూ దేశానికి అన్నం పెట్టే రైతును గౌరవించడం మనందరి బాధ్యత అని, మనం తినే తిండి వెనక రైతు పడే కష్టం మర్చిపోకూడదని తెలియజేశారు. వృత్తులన్నిటిలోకి ప్రపంచ ఆకలి తీర్చే వ్యవసాయం అనేది చాలా గొప్పదని అలాంటి వ్యవసాయాన్ని నమ్ముకొని జీవిస్తున రైతులందరికీ మనం ఎప్పటికీ ఋణపడి ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించినందుకువీరిని పాఠశాల యాజమాన్యం డైరెక్టర్ శ్రీవిద్య, చైర్మన్ మల్లంపల్లి శ్రీధర్, ఏజీఎం అరవింద్ రెడ్డి, కోఆర్డినేటర్ నాగరాజులు అభినందించారు. ఈ కార్యక్రమంలోపాఠశాల డీన్ రవి, ప్రైమరీ, ప్రీ ప్రైమరీ ఇంచార్జిలు నూకల సునీత, తిరుమల ప్రీ ప్రైమరి ఉపాధ్యాయులు ఐ.హెప్సిబా, సునీతా, మంగ దేవి,లావణ్య, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

